# అర్హులందరికీ దశలవారీగా దళితబంధు


ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తమ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


సదస్సుకు హాజరైన దళితబంధు లబ్ధిదారులు

- అందరికీ దళిత బంధు వస్తుంది
- దళితుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలను తిప్పికొట్టాలి
- ఆసక్తి, అనుకూలత ఆధారంగా యూనిట్లు ఎంపిక చేసుకోవాలి
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి
- ఇంత మంచి పథకాలు దేశంలో ఎక్కడాలేవు
- ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తమ్

నారాయణఖేడ్, సెప్టెంబర్ 30: సీఎం కేసీఆర్‌కు మరోసారి పట్టం కట్టాలని, దళిత బంధు అర్హులందరికీ దశల వారీగా వస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గంలో రెండో విడత దళితబంధు లబ్ధిదారులకు నారాయణఖేడ్ పట్టణ సమీపంలోని జుజాల్‌పూర్ శివారులోని హెచ్‌ఆర్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తంతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితబంధు పథకంలో భాగంగా తొలి విడతలో 100 కుటుంబాలు, రెండో విడతలో 1100 కుటుంబాలకు లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ దళిత బంధు పథకం అమలు చేస్తుండడంతో విపక్ష పార్టీల్లో ఆందోళన పెరుగుతున్నదన్నారు. ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును చూసి ఓర్వలేక దళితుల మధ్య చిచ్చు పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. గత ప్రభుత్వాలు ఆ పార్టీ కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేకూర్చాయని, కేసీఆర్ ప్రభుత్వం ప్రతి పథకాన్ని పార్టీలకతీతంగా అమలు చేస్తున్నదన్నారు. దళితబంధు పథకం కింద ఎంపిక చేసిన మొదటి, రెండో విడతల లబ్ధిదారులకు కేటాయించడంలో సంగారెడ్డి జిల్లాలోనే నారాయణఖేడ్ ముందున్నదన్నారు. దీనికి అధికారులు, ప్రజాప్రతినిధుల చురుకైన పనితనమే కారణమని ఎమ్మెల్యే అభినందించారు. దళిత బంధు యూనిట్లను ఎంపిక చేసుకోవడంలో లబ్ధిదారులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ప్రతి దళితుడు సంపన్నుడిగా ఎదగాలనే సీఎం కేసీఆర్ సంకల్పం నెరవేరుతున్నదన్నారు. బీఆర్‌ఎస్ పార్టీని ఆశీర్వదించి మరోసారి సీఎం కేసీఆర్‌కు పట్టం కట్టాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు నరోత్తమ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో డీపీవో సురేశ్ మోహన్, విజయ డెయిరీ ఈడీ మోహన మురళీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చారి, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## దళితుల అభివృద్ధికి దళితబంధు


మాట్లాడుతున్న కార్పొరేషన్ చైర్మన్ నరోత్తమ్

ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన దళితుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ దళితబంధు పథకం తీసుకొచ్చారని రాష్ట్ర ఎస్సీ కారొషన్ చైర్మన్ వై.నరోత్తమ్ అన్నారు. ఇంత మంచి పథకం దేశంలో మరెక్కడా లేదని, వంద శాతం సబ్సిడీతో రూ.10 లక్షలు అందజేయడంతోపాటు లబ్ధిదారులు తమ యూనిట్లను సమర్థవంతంగా నిర్వహించుకునేలా అవగాహన కల్పిస్తుండడం గొప్ప విషయమన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యతను ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా తనకివ్వడాన్ని గర్వంగా భావిస్తున్నానన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్క దళితుడు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. దళితబంధు నిరాటంకంగా కొనసాగాలంటే మరోసారి సీఎం కేసీఆర్‌ను, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని దీవించాలని కోరారు.

# కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం

- తెలంగాణలో బీఆర్‌ఎస్ భారీ మెజార్టీ సాధిస్తుంది
- కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు
- రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్‌రావు


మాట్లాడుతున్న నియోజకవర్గ సమన్వయ కర్త దేవీప్రసాద్

జహీరాబాద్, సెప్టెంబర్ 30: ఈసారి ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ తెలంగాణలో అధిక స్థానాల్లో భారీ విజయం సాధిస్తుందని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, నియోజకవర్గ సమన్వయ కర్త దేవీప్రసాద్, ఎమ్మెల్యే మణిక్‌రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ఎం.శివకుమార్, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ తన్వీర్ తెలిపారు. శనివారం జహీరాబాద్ పట్టణ బీఆర్‌ఎస్ ముఖ్యనాయకుల సమావేశాన్ని పీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. అమలుకు సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోకుండా జాగ్రత్తగా ఉండేందుకు చైతన్యం చేయాలన్నారు. జహీరాబాద్‌లో బీఆర్‌ఎస్ శాసనసభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్‌ఎస్ పార్టీ కృషి చేస్తున్నదన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలుచేశారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం జహీరాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందన్నారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వర్గాలకు సామూహిక భవనాలు నిర్మించిందన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు నిర్మించామన్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేశామన్నారు. పట్టణంలో ప్రధాన రోడ్డును విస్తరించి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జి.గుండప్ప, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోయినోద్దీన్, మంకల్ సుభాశ్, మురళీకృష్ణాగౌడ్, తంజీం, వెంకటేశం, నామ రవికిరణ్, శ్రీకాంత్ రెడ్డి తోపాటు వార్డుల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పొంగి పొర్లుతున్న ఘనపూర్ ఆనకట్ట

పాపన్నపేట, సెప్టెంబర్ 30: ఎగువున కురిసిన వర్షాలకు సింగూరు ప్రాజెక్టులోకి వదర చేరుకోవడంతో ఘనపూర్ ఆనకట్ట పొంగి పొర్లుతున్నది. ఆనకట్ట నిండి దిగువకు 13 వేల క్యూసెక్కుల మేర నీరు ప్రవహిస్తున్నది. దీంతో ఏడుపాయల ఆలయం ఎదుట నుంచి నీరు స్వల్పంగా ప్రవహింస్తున్నది. ముందస్తు చర్యల్లో భాగంగా ఆలయంలో శనివారం ఉదయం పూజలు చేసి, మూసివేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురంలో ఉంచి పూజలు నిర్వహిస్తున్నారు. దీంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. వరద ఉధృతి తగ్గితే ఆలయాన్ని పునః ప్రారంభిస్తామని ఆలయ చైర్మన్ బాలగౌడ్, ఈవో మోహన్‌రెడ్డి తెలిపారు.

పొంగి పొర్లుతున్న ఘనపూర్ ఆనకట్ట




తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్తక సభ, చతుర్వేద సదస్సులో వేద పండితులతోపాటు పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దంపతులు

# బ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట

### చతుర్వేద సదస్సుతో లోక కల్యాణం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, సెప్టెంబర్ 30: బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం పటాన్‌చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ వేదశాస్త్ర ప్రవర్తక సభ, చతుర్వేద సదస్సు, తెలంగాణ విద్వత్ పరీక్షల మూడు రోజుల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వేదపండితులు ఎమ్మెల్యే దంపతులను పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రస్థాయి చతుర్వేద సదస్సు, తెలంగాణ విద్వత్ పరీక్షలకు పటాన్‌చెరు వేదికగా నిల్వడం గర్వకారణమన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల్లోనూ పేద బ్రాహ్మణులకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నానన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి నిరంతరం తపించే సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. చతుర్వేద సదస్సుతో లోకకల్యాణం జరుగుతుందన్నారు. ప్రజలందరి యోగక్షేమాల కోసం దీవించాలని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, గూడెం మధుసూదన్‌రెడ్డి దంపతులు, బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కిచ్చన్నపల్లి వేంకటేశ్వరాలయానికి

# రూ.95 లక్షలు మంజూరు


బోర్డు సభ్యుడిని సన్మానిస్తున్న గంగా జోగినాథ్

అందోల్, సెప్టెంబర్ 30: అందోల్ మండలంలోని కిచ్చన్నపల్లిలో ఉన్న వేంకటేశ్వరాలయానికి టీటీడీ రూ.95 లక్షల నిధులు మంజూరు చేసినట్లు జోగిపేట ఏఎంసీ మాజీ చైర్మన్ గంగా జోగినాథ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 800 ఏండ్ల చరిత్ర కలిగిన కిచ్చన్నపల్లి వేంకటేశ్వర ఆలయం పునర్నిర్మాణానికి గతంలో టీటీడీ రూ.కోటి 25 లక్షలు మంజూరు చేసిందని, జోగిపేటకు చెందిన మన్నాన్‌పల్లి పర్వయ్య కుటుంబ సభ్యులు కామన్ గుడ్ ఫండ్ కింద రూ.25 లక్షలు విరాళంగా అందజేశారని తెలిపారు. ఆ నిధులు సరిపోకపోవడంతో మళ్లీ టీటీడీ అధికారులు రూ.95 లక్షలు మంజూరు చేశారన్నారు. కిచ్చన్నపల్లి వేంకటేశ్వర ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తమవంతు ప్రయత్నం చేస్తామని వారు లిపారు. ఇందుకు టీటీడీ బోర్డు సహకారం అభినందనీయమని కొనియాడారు. వేంకటేశ్వర ఆలయ అభివృద్ధికి సహకారం అందించిన టీటీడీ బోర్డు మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి, బోర్డు మాజీ సభ్యుడు జీవన్‌రెడ్డి, ఎల్‌ఏసీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, ఆలయ పనులకు సహకరించిన టీటీడీ బోర్డు మాజీ సలహాదారు కొండల్‌రావుకు జోగినాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ||గ||ల ప్లాట్స్, గ|| 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.
NT-1932-All

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.
NT-310339-All

★Wanted Civil Engineer (Narayankhed Project) Mechanical Engineer (Sadsivpet, Factory) Mobile: 9346349908. Mail: expeeengineeringhr@gmail.com
NT-318387

**WANTED REPORTERS**

★Wanted Reporters in Each Mandal all the Districts (Minimum 3 Months Experience Required), immediate appointment @ SWATHI NEWS, Secunderabad. Ph: 7997733373
NT-318380-All